## రాజ్ భాషా విభాగం

## బ్యాంకింగ్ హిందీ ఫీల్డ్ 2016-17 లో విశిష్ట రచనలకు పురస్కారాలు – నామినేషన్ల కొరకై ఆహ్వానం

బ్యాంకింగ్ హిందీ లో మూల (ఒరిజినల్) రచనలు మరియు ఆర్థిక/ బ్యాంకింగ్/ ద్రవ్య (ఫైనాన్సు) రీసెర్చ్ ని ప్రోత్సహించడానికి రిజర్వు బ్యాంక్ 'బ్యాంకింగ్ హిందీ విశిష్ట రచనలకు పురస్కార పథకం' ను ప్రారంభించింది. నామినేషన్ల ఆహ్వానానికి ప్రమాణాలు (క్రైటీరియా) క్రింద ఇవ్వబడ్డాయి:

1. **అర్హతలు**

(అ) భారతీయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు (అసిస్టెంట్లు మరియు అసోసియేట్స్, మొదలగువారు కూడా) హిందీ లో కనీసం ఒక పుస్తకాన్ని (మూల రచనల) 200 పేజీలకు తక్కువగాకుండా ఎకనామిక్స్ /బ్యాంకింగ్/ఫైనాన్షియల్ సబ్జక్ట్స్ లలో రచించిన వారైతే ఈ పురస్కారానికి అర్హులు.

(ఆ) గత మూడు సంవత్సరాల అవధిలో ( జులై 01, 2014 నుండి జూన్ 30, 2017 మధ్య కాలంలో) పై పేరా (అ) లో పేర్కొన్న అంశాల(subjects)మీద హిందీ లో రచించిన పుస్తకాలు ఈ పురస్కారానికి అర్హత కలిగిఉంటాయి.

(ఇ) ఒకతడవ పురస్కారం పొందిన వ్యక్తి తదుపరి ఐదు సంవత్సరాల వరకు పరిగణనలోనికి తీసుకోబడరు.

2. **మూల్యాంకనం (ఎవల్యూషన్) కమిటీ**

(అ) ఎకనామిక్స్ /బ్యాంకింగ్/ఫైనాన్స్ ప్రొఫెసర్లు ఇద్దరు మరియు హిందీ భాషా ప్రొఫెసర్ ఒకరు. వీళ్ళలో సీనియర్ ప్రొఫెసర్ ఛైర్మన్ గా ఉంటారు.

(ఆ) డిప్యూటీ జనరల్ మేనేజర్-ఇన్చార్జ్, రాజ్ భాషా విభాగం , భారతీయ రిజర్వు బ్యాంక్, కేంద్రీయ కార్యాలయం వారు కార్యదర్శి సభ్యుడు గా ఉంటారు.

(ఇ) రాజ్ భాషా విభాగం , భారతీయ రిజర్వు బ్యాంక్, కేంద్రీయ కార్యాలయం వారు కమిటీ సెక్రటేరియట్ గా పని చేస్తారు

**3. <u>ఎంపిక విధానం</u>**

(అ) వచ్చిన విశిష్ట రచనలను ఛైర్మన్ మరియు కమిటీ మెంబర్లకు పరిశీలన కోసం పంపడం జరుగుతుంది.

(ఆ) ఎకనామిక్స్ /బ్యాంకింగ్/ఫైనాన్స్ ప్రొఫెసర్లు రచనలోని విషయాలను (కంటెంట్)

పరిశీలిస్తారు. హిందీ భాషా ప్రొఫెసర్ భాష మరియు శైలిని పరిశీలిస్తారు.

(ఇ) 60 శాతం పరిగణన (వెయిటేజ్) రచనలోని విషయానికి మరియు 40 శాతం పరిగణన (వెయిటేజ్) భాష మరియు శైలికి ఇవ్వడం జరుగుతుంది.

**4. <u>పురస్కారాల సంఖ్య:</u>** గరిష్టంగా మూడు.

**5. <u>మొత్తం పురస్కారం</u>**: ఒక్కొక్కదానికి రూ.1,25,000/- (ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు) చొప్పున ప్రధానం చేయడం జరుగుతుంది.

ఈ పథకం లో పాల్గొనదలచిన ప్రొఫెసర్లు నిర్దేశించిన ఫార్మేట్ లో నామినేషన్లను వారి రచనలతో ప్రతి రచనకుఅయిదు ప్రతుల చొప్పున జతపరిచి డిసెంబర్ 15, 2017 తేదీ లోగా పంపవలిసిఉంటుంది. పూర్తికాని / ఆలశ్యంగా చేరేటువంటి నామినేషన్లు అంగీకరించబడవు. పురస్కారాల ఎంపిక నిర్ణయాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంక్ వెబ్

సైటు www.rbi.org.in లో ప్రకటిస్తారు, అలానే విజేతలకు కూడా తెలియబరుస్తారు. ఈ విషయంలో దరఖాస్తుదార్ల నుంచి ప్రత్యక్షంగా ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అంగీకరించబడవు. విజేతలకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు  నిర్వహించే రాజ్ భాషా వార్షిక ప్రదానోత్సవం లో పురస్కార ప్రధానం జరుగుతుంది.